## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గిరిజన సంఘం నాయకులు



సీఎంను కలిసిన గిరిజన సంఘం నాయకులు

**కొడంగల్,ఫిబ్రవరి 9ప్రభాతవార్త** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కొడంగల్ నియోజకవర్గ గిరిజన సంఘం నాయకులు కలిశారు.శుక్రవారం హైద్రా బాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన స్వగృహంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈనెల 15న జరుగనున్న శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహరా జ్ 285వ జయంతి ఉత్సవాలకు రావాలని సీఎంను ఆహ్వానించినట్లు తెలిపారు.సీఎంను కలిసిన వారిలో కొడంగల్ నియోజకవర్గం సద్గురు సేవాలాల్ మహరాజ్ ఉత్సవ కమిటీ అద్యక్షులు శివ రాం చవాన్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,ఎస్టీ సెల్ ప్రసిడెంట్ తార్యానాయక్,బొంరాస్‌పేట్ మండల మాజీ ఉపాద్యక్షులు దేశ్యానాయక్,సంతోష్‌నాయక్,సుభాష్‌నాయక్ తదితరులున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి తెలిపారు. తాండూరులో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ 2 పోస్టులు కలిగి ఉండగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా అండ్ కంప్యూటర్ అప్లికేషన్ లేదా బ్యాచిలర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ విద్యా అర్హత కలిగి ఉండాలని,రికార్డు అసిస్టెంట్ 2,హౌస్ కీపర్ 4 పోస్టులకు డిగ్రీ అర్హత,అసిస్టెంట్ లైబ్రరీ 1 పోస్టుకు డిగ్రీ లేదా డిప్లమా ఇన్ లైబ్రరీ అటెండెంట్ 3 పోస్టులకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆమె తెలిపారు.హెవీ వెహికల్ డ్రైవర్ 1 పోస్టుకు పదో తరగతి చదవి హెవీ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా డ్రైవర్ 1 పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఫోర్‌వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఐటిఐ ఎలక్ట్రానిక్స్ లేదా డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఉత్తీర్ణత కలిగి వారు 1 పోస్ట్ కలిగి ఉన్నందున అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పై పోస్టులకు 18 నుండి 43 ఏళ్ల కలిగిన అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో రెండు జతల దరఖాస్తును ఈనెల 12 నుండి 17 వరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల తాండూరు నందు సమర్పించాల్సిందిగా ఆమె తెలిపారు.ఏదేని సమాచారం నిమిత్తం 9948176126ను సంప్రదించాలి





వివి ప్యాట్ల పరిశీలనలో పాల్గొన్న అధికారులు

## వివి ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలన

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,వీవీ ప్యాట్ల మొదటి స్థాయి పరిశీలనను ఎన్నికల కమిషన్ అదనపు కార్యదర్శి,ఎఫ్ఎల్‌సి పరిశీలకులు ఎ. మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు. పట్టణంలోని ఈవీఎం గిడ్డంగిలో భద్రపరిచిన, ఈవీఎం, వివిప్యాట్ మొదటి విడత పరిశీలన చేపడుతున్న సాంకేతిక నిపుణులను ఎఫ్ఎల్‌సిలో చేపడుతున్న పనులపై అదనపు కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు.ఎఫ్ఎల్సీలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,ఆర్డిఓ విజయకుమారి,తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఈవిఎంల ఎఫ్ఎల్‌సి నిర్వాహణన పరిశీలన



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఈవిఎం,వివిప్యాట్ల ఎఫ్ఎల్‌సి నిర్వాహణను పరిశీలించిన రాష్ట్ర ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్‌కుమార్, పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న ఈవిఎం,వివిప్యాట్ల ఫస్ట్ లేవల్ చెకింగ్‌ను రాష్ట్ర ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్‌కుమార్ పరిశీలించారు. త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కలెక్టరేట్‌ను సందర్శించిన ఆయనకు జిల్లా కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఈవిఎంల ఫస్ట్ లేవల్ చెకింగ్ జరుగుతున్నందున పరిశీలించటానికి లోకేష్‌కుమార్ విచ్చేశారు. రాష్ట్ర ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్‌కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈవిఎం,వివిప్యాట్ల ఎఫ్ఎల్‌సి ప్రక్రియను పరిశీలించారు. వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎఫ్ఎల్‌సి ప్రక్రియ జరుగుతుందని, పకడ్బందీగ తనిఖీలు జరుగుతున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఆ తరువాత ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నుంచి ఎన్నికల పరిశీలకులు నవీన్‌దుద్ది మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి ఎఫ్ఎల్‌సి ప్రక్రియను పరిశీలించారు. ఆయనకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఎఫ్ఎల్‌సి ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు నవీన్‌దుద్ది పరిశీలించి ఏర్పాట్ల గురించి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం, వివిప్యాట్లు, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును ఇసిఐఎల్ ఇంజనీర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగ పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల పరిశీలకులు కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ హరిప్రియ, తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్పంచుల పనితీరు భేష్ : ఎంపీపీ

### ఘనంగా సర్పంచ్‌ల వీడ్కోలు వేడుక

**మాడ్గుల,ఫిబ్రవరి09,ప్రభాతవార్త:** గల ఐదేళ్ల కాలంలో మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచుల చేసిన కృషి మరువలేనిదని మాడ్గుల మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం ప ద్మారెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పద్మారెడ్డి మాట్లాడుతూ ఈ సర్పంచ్‌ల పనితీరు అభినందనీయమని కొనియాడారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండి సేవలు అందిచారని గుర్తుకు చేశారు.చాలా మంది సర్పంచ్‌లు తమ గ్రామాల అభివృద్ధి కోసం తమ భూములు అమ్ముకున్నారని మరి కొందరు అప్పులు చేసి పనులు చేశారని అన్నారు.గత ప్రభుత్వంతో సర్పంచ్‌లను ఇబ్బందులకు గురి చేసిందని అయినా సర్పంచ్‌లు మనోధైర్యంతో పని చేశారని గుర్తుకు చేశారు.గతంలో అప్పులతో ఆత్మహత్య చేసుకున్న కాశగూడెం సర్పంచ్ హజారుద్దీన్‌ను గుర్తుచేసుకున్నారు. వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎమిరెడ్డి జైపాల్‌రెడ్డి, వెంకటయ్య, సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, హన్మ న్‌రాథోడ్, స్వప్న,రూప,విజయ,పద్మా,కళ, యాదమ్మ, జయలక్ష్మి, హంసీ,లక్ష్మి,తహసీల్దార్ నిరంజన్‌రావు,ఎంపీడీఓ రాఘవులు, ఎంఈఓ సర్దార్‌నాయక్,పిఆర్ఏఈ సూర్యవంశీ, ఎంపీఓ వేజన్న,పశువైద్యాధికారి గ్యార శేకర్ ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





సర్పంచ్‌లను సత్కరించిన ఎంపీపీ పద్మారెడ్డి

# ఆదిభట్ల మున్సిపల్‌లో అవిశ్వాస తీర్మానం

## ఆదిభట్ల చైర్‌పర్సన్ పదవి కోల్పోయిన ఆర్థిక గౌడ్



ఆదిభట్ల మున్సిపాలిటీ దృశ్యం

**ఆదిభట్ల ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త ఆర్థిక గౌడ్,వైస్ చైర్మన్ కోరే కలమ్మలపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.చైర్మన్ పదవిని కొత్త ఆర్థిక గౌడ్,వైస్ చైర్మన్ పదవిని కోరే కలమ్మలు కొల్పోయారు. మొత్తం 15 మంది కౌన్సిలర్లకు గాను 13 మంది కౌన్సిలర్లు చైర్మన్,వైస్ చైర్మన్‌కు వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిభట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...దేశం విలువలే ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తూ ఆదిభట్ల చైర్మన్‌గా ఎన్నిక కవడాన్ని ప్రజలు హర్షించలేదు.కాబట్టి నేడు అందరూ కౌన్సిలర్లు కూడా అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది.అవిశ్వాసం నెగ్గడం కూడా జరిగిందని మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని అందరూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గతంలో ఎన్నో చర్చలు జరిగాయని,కాంగ్రెస్ పార్టీ కూడా నన్ను సస్పెండ్ చేయడం జరిగిందని మేము కాంగ్రెస్ పార్టీ 8 మంది కౌన్సిలర్లు గెలిస్తే మా మెజార్టీ కౌన్సిలర్ల అభిప్రాయాన్ని వ్యక్తపరిచే స్వతంత్రం భారత రాజ్యాంగంలో ,పొలిటికల్ పార్టీ నియమాలలో ఉన్నాయని మెజార్టీ కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు చైర్మన్,వైస్ చైర్మన్‌లను ఎన్నుకోవడం జరుగుతుందని ,ఈ సంవత్సరం కాలం పాటు అందరూ కౌన్సిలర్లు కూడా కష్టపడి నాలుగు సంవత్సరాల కుంటుపడిన మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అధికారి అనంతరెడ్డి,డిసిపి సునీతా రెడ్డి,అడిషనల్ డిసిపిలు, ఎసిపి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జీ కమిషనర్ శ్రీకాంత్,సిఐలు,ఎస్సైలు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కన్నీరు పెట్టుకున్న ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ ఆర్థిక**

ఆదిభట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్థిక గౌడ్‌పై నేగ్గిన 13 మంది కౌన్సిలర్లు ముందుగానే కార్యాలయానికి వచ్చి అవిశ్వాసం తనపై వ్యతిరేకంగా ఓటు వేసిన కౌన్సిలర్లు డబ్బులు అమ్ముడుపోయారని మీడియా సమక్షంలో తీవ్ర స్థాయిలో కన్నీటి పరమయ్యారు.ఈ సందర్భంగా ఆర్థిక గౌడ్ మాట్లాడుతూ..మళ్లీ నిరంజన్ రెడ్డి అక్రమాలతో గత నాలుగు సంవత్సరాల నుండి నన్ను ఇబ్బంది పెడుతున్నారని ఈరోజు కౌన్సిలర్ అందరికి డబ్బు ఆశ చూపించి తనకు వ్యతిరేకంగా ఓటు వేసే అవిశ్వాస తీర్మానం పెట్టారని వాపోయారు.



మీడియాతో మాట్లాడుతున్న ఆదిభట్ల కౌన్సిలర్లు

# మిగులు సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి వెంటనే డెలివరీ చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



రైస్ మిల్లర్లకు సంబంధించిన అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** 2022-23 ఖరీఫ్,రబీ కాలం మిగులు సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి వెంటనే డెలివరీ చేయాల్సిందిగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు.శుక్రశారం కలెక్టర్ కార్యక్రమంలో తన ఛాంబర్‌లో రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....2022-23 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్,రబీ మిగులు సిఎంఆర్ బియ్యాన్ని ఈనెల 29 వరకు ఎఫ్‌సిఐకి డెలివరి చేయాలని ఆదేశించారు.ఇట్టి అవకాశాన్ని చదివినగం చేసుకొని వెంటనే బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు.మిల్లర్లు ఎవరైనా రీసైక్లింగ్‌కు పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారులు తమ పరిధిలోని మిల్లర్లను సంప్రదించి వారి సామర్థ్యం ప్రకారం సిఎంఆర్ డెలవరీ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్లులలో ప్రస్తుతం నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫారాల అధికారి రాజేశ్వర్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కొండల్ రావు ,డిప్యూటీ తహసీల్దార్లు,రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలేశ్వర గుప్తా,శ్రీధర్ రెడ్డి,మిల్లర్ల యాజమాన్యులు పాల్గొన్నారు.





పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

## 65 కిలోల గంజాయి పట్టివేత

**మేడ్చల్, ఫిబ్రవరి 9. ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మం డలం లోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి కండ్లకోయ ఆక్జిజన్ పార్కు వద్ద 44వ జాయతీ రహదారిపై గురువారం ఎస్ఓటీ పోలీసులు గురువారం రాత్రి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానం వచ్చిన ఓ కారును ఆపి తనికీ చేసి అందులోని సిఎన్‌జీ గ్యాస్ సిలిండర్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఆగ్రాకు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు నిర్ధారణ చేసుకుని 65 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, గంజాయిని తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహారెడ్డి తెలిపారు.

## దామగుండం అడవిలో నేవీ రాడార్‌కోసం భూమి సర్వేచేస్తున్న అధికారులు

**పూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రం సమీపంలోని దామగుండం అడవిలో నేవీరాడార్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించడంతో భూమి సమీకరణకోసం సర్వేపనులు చకచకా జరిగిపోతున్నాయి.ఈ ప్రాంతంలో 2900 ఎకరాల్లో నేవీ రాడార్ స్టేషన్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు అభించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ,రెవెన్యూ,అటవీశాఖలు సంయుక్తంగా సర్వేచేసి హద్దులను గుర్తించేపనిలో పడ్డారు.ఈ కార్యక్రమంలో నేవీ కెప్టెన్ దాస్,ఆర్ఐ సుధాకర్,అటవీశాఖ అధికారులు వీరబాబు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దామగుండం అడవిలో సర్వేచేస్తున్న వివిధ శాఖల అధికారులు

# వ్యభిచార కూపంపై ఎస్వోటీ పోలీసుల దాడి

## పది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మొయినాబాద్,ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నడుపుతున్న వారిపై ఎస్‌ఓటి పోలీసులు దాడి చేసి గుట్టురట్టు చేసిన సంఘటన మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోని కనకమామిడి గ్రామ రెవెన్యూలో హ్యాపి హోమ్స్ వెంచర్లలో ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు నెలలుగా ఆంధ్రప్రాంతానికి చెందినటువంటి ఏడు మంది యువకులు ముగ్గురు రోజువారీ కూలీ చేస్తున్నటువంటి మహిళలను తీసుకొచ్చి కనుగమ 28వ గల హ్యాపీహోమ్స్ వెంచర్లో రాజు ఫామ్ హౌస్‌లో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నడిపిస్తున్నారన్న పక్క సమాచారంతో శుక్రవారం ఫామ్ హౌస్‌పై దాడి చేయగా వ్యభిచారకూపని నడుపుతున్న వారు పట్టుబడ్డారు. పోలీసులు దాడి చేసినప్పటికీ ఏడుగురు యువకులను ముగ్గురు యువతులను అదుపులోకి తీసుకుని మొయినాబాద్ పోలీసులకు తరలించారు. వెంటనే వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో స్థానికులు ఇద్దరు వ్యభిచార కూపము నడపడానికి సహకరించినట్లు తెలిసింది. ఇందులో శ్రీనివాస్ మరియు రాజు ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. రామకృష్ణ, సంతోష్, రమాకాంత్ అభిలాష్‌రెడ్డి, విట్టలు, వాచ్మెన్ సంపత్‌లను పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. ఇంకా ఎవరైనా ఉన్నారా అంటు పోలీసులు వారిని విచారిస్తున్నట్లు తెలిపారు.



యవకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

# పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,హైదారాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కరప త్రాలు, గోడపత్రికలను కలెక్టర్ శాశంక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...నులిపురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృ హాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఫిబ్రవరి 27వ తేదీన అందచేసేలా చర్యలు చేపట్టాల న్నారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్స రాలు కలిగిన 8లక్షల 9వేల357 మంది పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి 40 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 1774 మంది ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బందితో టీచర్లను సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగా హన కలిగించాలని, గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజాప్రతి నిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడి కేంద్రా లలో వందశాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యా చరణ ఉండాలని, ఆ రోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయేన్య విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్స్ పోలియోపై కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 3వ తేదిన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికి పోలియో చుక్కలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా వైద్యా రోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, జడ్పిసీఈవో దిలీప్ కుమార్, డీఆర్డీవో పిడి ప్రభాకర్, ఇంచార్జి డీపీవో సంధ్యారాణి,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మజా రమణ, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్‌రావు, జిల్లా ఇమ్యూ నైజషన్ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి, సంబంధిత జిల్లా అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

# అంబేద్కర్ రాజ్యాంగం ఎన్నోదేశాలకు ఆదర్శం

## -"బిసినోట్" పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రేవంత్‌రెడ్డి, బిసిరాములు, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు తదితరులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

భారతదేశంలో అంబేద్కర్ ఒబిస్యుతమని ,ఆయన దేశానికి అందించిన రాజ్యాంగం ఎన్నోదేశాలకు ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలోని తనఛాంబర్‌లో బిసి కమిషన్ తొలిచైర్మన్ బిఎస్‌రాములు భారత రాజ్యాంగం, ఒబిసిలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్ ప్రస్తావన పేరుతో రాసిన "బిసినోట్ "పుస్తకాన్ని సిఎం ఆవిష్కరించారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిసామాజిక వర్గానికి,కులానికి ప్రాతినిథ్యం, అవకాశం జనాభా దామాషా మేరకు ప్రతిపాదించి అమలు జరిపితే అన్ని ప్రాంతాలకు అన్నివర్గాలకు సమానమైన అవకాశాలు అందుతాయన్నారు. తద్వారా ఆయా సామాజికవర్గాల్లో ప్రాతినిథ్యం పెరిగి ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుందన్నారు. ఈసందర్భంగా కులగణనపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి ఒబిసి సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది. దేశవ్యాప్తంగా ఒబిసి రిజర్వేషన్ల అమలుకై భారతీయ ఒబిసి సమాఖ్య చేస్తున్న ఉద్యమానికి మద్దతు కావాలని సంఘం జాతీయ అధ్యక్షుడు కె.కోటేశ్వర్‌రావు, పుస్తకరచయిత సమాఖ్య గౌరవాధ్యక్షులు బిఎస్‌రాములు కోరారు. ఈకార్యక్రమంలో సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనందిన్ని వెంకటేశ్వర్‌రావు, సభ్యులు చింతకాయల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కవితకు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసే నైతిక హక్కు లేదు

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే అసెంబ్లీలో మహాత్మాజ్యోతిరావ్ పూలేవిగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు, ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తామని ప్రకటించడం సిగ్గు చేటని పలు తెలంగాణ ఉద్యమ సంఘాలు నిశితంగా విమర్శించాయి. ధర్నా చౌక్‌లో ధర్నాలను నిషేధించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి 12వ తేదీన ధర్నా చేస్తామని కవిత ప్రకటించడం అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని సంఘం నాయకులు విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరుణాకర్ దేశాయి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్, ఉద్యమ కారుల జాక్ కన్వీనర్ రామగిరి ప్రకాశ్ తదితరులు మాట్లాడుతూ కవిత ధర్నా చేయడానికి అనుమతి ఇవ్వరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు అనుమతి ఇస్తే ఉద్యమకారులంతా ఐక్యంగా అడ్డుకుంటామని, ఆపైన జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబానికి పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఎదుట పెట్టాలన్న ఆలోచన ఎందుకు గుర్తుకు రాలేదని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం టి-జెఎసి చైర్మన్‌గా ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామని ప్రకటిస్తే అర్ధరాత్రి ఆయన ఇంటిని ముట్టిడించి తలుపులు పగలగొట్టి అరెస్టు చేశారని ఆరోపించారు. కవిత ధర్నా చేయాలనుకుంటే ముందుగా గన్‌పార్కులోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కును నెలకు రాసి ధర్నా చేయాలని వారు హెచ్చరించారు. ఈ ధర్నాలో దోమ్మట వెంకటేష్, సుధాకర్, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్ దేశాయ్ చిత్రంలో చీమా శ్రీనివాస్ తదితరులు

# కార్పొరేట్ శక్తులు విద్యుత్ సంస్థల్లోకి వస్తే రైతులకు తీవ్ర నష్టం

**-"సేవ్ పవర్ సెక్టార్-సేవ్ ఇండియా "నినాదంతో దేశవ్యాప్త ఆందోళనలు**

**-ఏఐఎస్ఈఈ ప్రధాన కార్యదర్శి మోహన్ శర్మ**

**హైదరాబాద్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

విద్యుత్ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే దిశగా కేంద్రం ప్రయత్నిస్తుందని వాటిని కార్మిక లోకమంతా ఐక్యంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆల్ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ (ఏఐఎస్ఈఈ) ప్రధాన కార్యదర్శి మోహన్ శర్మ అన్నారు. కార్పొరేట్ కంపెనీలు విద్యుత్ సంస్థల్లో అడుగుపెడితే సామాన్య ప్రజలతోపాటు రైతులపై తీవ్ర ఆర్థికభారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లోని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సేవ్ పవర్ సెక్టార్-సేవ్ ఇండియా "నినాదంతో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యుత్ సంస్థలను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులతోపాటు ప్రజలపై ఉందన్నారు. 15లక్షల మంది ఉద్యోగులు ,విద్యుత్‌రంగంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పనిచేస్తున్నా ని సమానపనికి సమానవేతనం కార్మికులకు చెల్లించాలని సుప్రీంకోర్టు సూచించినా వాటిని నేటికి అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి లేకుండా కేంద్రం నిర్ణయాలు తీసుకోవద్దని, కార్పొరేట్ కంపెనీలు విద్యుత్ సంస్థల్లోకి వస్తే విద్యుత్ యూనిట్ ధరలు భారీగా పెరిగి సామాన్యులకు కరెంట్ దూరమవుతుందన్నారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల యూనియన్లతో కలిసి పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌శర్మ, సాయిబాబు తదితరులు

**నేడు,రేపు ఏఐఎస్ఈఈ జాతీయ సమావేశం ..**

ఏఐఎస్ఈఈ 16వ జాతీయ సమావేశాన్ని శని,ఆదివారాల్లో రెండురోజులపాటు ఎర్రగడ్డ జిటిఎస్ కాలనీలోని జెన్కో ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు తెలిపారు. దీనికి దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల నుంచి సుమారు 300మంది ప్రతినిధులు హాజరవుతారని 10వేలమంది కార్మికులతో స్వాగత ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సలహాదారు మల్లురవి, జమ్మూ -కశ్మీర్, నేపాల్ నుంచి పలువురు ముఖ్యనేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఏఐఎస్ఈఈ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహ్మద్ షమీముల్లా, సెక్రటరీ కృష్ణ భోయర్, 1104 రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో స్థానం సంపాదించిన వ్యక్తి రమణాచారి



గాయనీ సంయుక్త బృందం సభ్యులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

ప్రముఖ సంగీత గురువు, గానసభ సంగీత కళాశాల అధ్యాపకురాలు సంయుక్త తమ శిష్యబృందంతో కలిసి అన్నమయ్య, రామదాసు కీర్తనలు శ్రావ్యంగా గానం చేసి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. శుక్రవారం రాత్రి త్యాగరాయ గానసభ నిర్వహణలో త్యాగరాయ గానసభలోని కళాలలిత కళా వేదికలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా సంకీర్తనల గాన కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త బృంద గానాన్నోక్ష ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్ హాజరై ప్రసంగిస్తూ సంగీతం మనసుకి విశ్రాంతి ఇస్తుందన్నారు. ధనం సంపాదించిన ఎందరో అధికారులు చాలా మంది ఉన్నారని, ప్రజల హృదయాలలో స్థానం సంపాదించిన వారిలో కెవి.రమణాచారి ప్రముఖులు అని అన్నారు. దేశంలో ఎక్కడా ఒక అధికారి పదవి విరమణ చేసిన తర్వాత కూడా రోజుల తరబడి ఆయన జన్మదినోత్సవాలను వేడుకగా జరగడం వినలేదని, అది ఒక్క రమణాచారి విషయంలో మాత్రమేనని అన్నారు. ఆయన సహృదయత, ప్రేమతత్వం ఇందుకు కారణం అని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ రమణాచారి పట్ల ఉన్న అభిమానంతో కళాసప్తాహం జరిపామని, ఇందుకు సహకరించిన వారితో పాటు దినపత్రికల వారికి ధన్యవాదాలు తెలిపారు

## 14న వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకోవాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఈ నెల 14న వాలెంటైన్స్ డే (ప్రేమికుల దినోత్సవాన్ని) బహిష్కరించి వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకోవాలని, విహెచ్‌పి, బజరంగ్ దళ్ పిలుపునిచ్చాయి. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షుడు పండరీనాథ్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు వాలెంటైన్స్ డేను నిరసిస్తూ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విదేశీ విష సంస్కృతిని విడనాడిభారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించే విష సంస్కృతిని యువతపై రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలికావద్దని సూచించారు. 14 వ తేదీన పుల్వామాలో జరగిన ఘటన ఆధారంగా ఆరోజు వీరమరణం పొందిన ఆత్మకు శాంతి చేకూరాలనే లక్ష్యంతో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజున పార్కుల్లో, హోటల్స్, పబ్‌లు, విహార స్థలాల్లో సంచరించవద్దని వారు కల్తి ప్రేమికులను కోరారు. సంచరిస్తే అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

## భారతీయసంస్కృతి, సంప్రదాయాలలో హరికథకు సముచిత స్థానం

**-ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిసన్ పూర్వ సభ్యుడు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ పి.రఘు**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

భారతీయసంస్కృతి, సంప్రదాయాలలో హరికథకు సముచిత స్థానం ఉందని ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిసన్ పూర్వ సభ్యుడు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ పి.రఘు అన్నారు. నల్లకుంటలోని శృంగేరి శంకర మఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని హరికథా మహోత్సవాల సందర్భంగా నల్లగొండకు చెందిన జల్దా విశ్వనాథ జయరాములు భాగవతార్‌చే 'శ్రీనివాస కళ్యాణం' హరికథాగాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పి.రఘు మాట్లాడుతూ హరికథ పితామహుడు ఆధిభట్ల నారాయణదాసు వంటి మహనీయులు ఈ కళారూపానికి జీవం పోశారన్నారు. డాక్టర కె.వి.రమణాచారి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న హరికథ కళాకారులను ఆదుకుంటూ వారికి ఉపాదికి, ప్రదర్శనలు ఇప్పించడానికి ఎంతో కృషి చేశారన్నారు. భారతీయ సంస్కృతిని, భాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్,శంకరమఠం శాఖాధిపతి కె.కృష్ణారావు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. హరికథా గానానికి తబలపై సుధాకర్, వయొలిన్‌పై శశిభూషణ్ వాద్యసహకారాన్ని అందించారు.

## భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

కాటేదన్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ అభివృద్ధి పనులను శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ సీవరేజ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్రి మహేందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,రాము,జనార్దన్,ఓం సింగ్,గోవర్దన్ రెడ్డి,పాండు,కృష్ణ రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## టీవీన్యూస్ ప్రజెంటర్స్-2023 పురస్కారాల ప్రదానం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రసార మాధ్యమాల్లో విధులు నిర్వహిస్తున్న టీవీన్యూస్ ప్రజెంటర్స్-2023కు గాను పురస్కారాలను ప్రదానం చేయబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత లోకం కృష్ణయ్య వివరించారు. 10న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో జీవిత సాఫల్య పురస్కారాలను పిళ్ళా నిర్మల(ఫ్రీలాన్స్), జి.రమణ బాబు తదితరులు ముఖ్యఅతిథిగా హాజరయ్యే విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు చేతులమీదుగా అందుకుంటారని,గంగోత్రి గోసంరక్షణ సమితి చైర్మన్ జి.హనుమంతరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఆర్య లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి, సభను యువకళావాహిని సంస్థ అధినేత లంక లక్ష్మీనారాయణ, హెలెన్ కిల్లర్స్ ఇన్సిటీట్యూట్ రీసర్చ్ చైర్మన్ పి.ఉమర్ ఖాన్, ఇనుగాల యుగేంధర్‌రెడ్డి, కళాభిమాని శైలజ, పారిశ్రామికవేత్త కె.విజయలక్ష్మి, కళాపోషకులు వీరభోగ వసంతరాయలు, బిజెపి నాయకులు బీరం ఇందిరారెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయనీ గాయకులు వినోద్‌బాబు, శ్రీ, లలితారావు, విజయలక్ష్మి శెట్టి, టివి.రావు, సంపత్‌కుమార్, డి.స్వర్ణలత తదితరులు గానం చేస్తారని, కరవొకే సహకారాన్ని సుదర్శన్ అందిస్తారు.

## కులగణనపై సుప్రీంకోర్టులో వాదనలు రెండు వారాల పాటు వాయిదా

**-జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** కులగణనపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయని జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ వివరించారు.ప్రఖ్యాత న్యాయకోవిదుతు కెఎస్.చౌహాన్, ఆర్.కృష్ణయ్య, కరుణానిధి తరఫున ప్రముఖ న్యాయవాదులు ఎంఎస్.రావు, ఎండి ఎన్.రావు, మహేష్ చారలు హాజరయ్యారు. 2020 నుంచి న్యాయస్థానంలో వాదనలు జరుగుతున్నాయి. పిటీషనర్ల తరఫున న్యాయవాదుల తీర్పుకోసం ఒత్తిడి చేసిన సందర్భంలో కేంద్రం తరఫున ముగ్గురు అదనపు సొలిసిటర్ జనరల్, పలువురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. కాగా మూడు సంవత్సరాల కింద ఆళ్ళ రామకృష్ణ వేసిన పిటిషన్‌పై కౌంటర్ వేయడానికి రెండు వారాల సమయం అడిగారని, దీనిపై తదుపరి వాయిదాలో పూర్తి సమాచారం ఇవ్వాలని, మరింత సమయం ఇక ఇవ్వడం కుదరని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగిందని వివరించారు.

## పీవీ గారికి భారత రత్న ప్రకటించటం హర్షనీయం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావుగారికి భారతరత్న పురస్కారం ప్రకటించటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నతమైన భారతరత్న అవార్డును ప్రకటించిన సందర్భంగా పీవీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పతనావస్థలో ఉన్న మన ఆర్థిక వ్యవస్థను తన విప్లవాత్మక నిర్ణయాలతో పునరుద్ధరించిన అపరమేధావి పీవీ నరసింహారావు అని కొనియాడారు. మన తెలంగాణ మహనీయునికి భారత రత్న రావటం యావత్ తెలంగాణ సమాజానికి గర్వకారణమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రధాన మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## పి.వి.కి భారతరత్న ప్రకటించడం గర్వించదగ్గ విషయం

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పి.వి.నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' అవార్డు ప్రకటించడం పట్ల పి.వి.నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్య దర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలలో తెలంగాణకు చెందిన పివి నరసింహారావుకు తొలిసారిగా భారతరత్న అవార్డు ప్రకటించడం తెలుగు ప్రజలకు గర్వకారణ మన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ప్రధాని మంత్రి స్థాయికి ఎదిగిన పివి గొప్ప రాజనీతజ్ఞుడని, బహుభాషాకోవిధుడని, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని, భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేశారని ఆయన గుర్తు చేశారు. పివి సేవలను గుర్తించి భారతరత్న ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపన ప్రతాప్

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

అన్నిదానాలో ్ల కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్,జక్కుల మహేశ్వర్ రెడ్డిలు తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం ప్రముఖ వ్యాపార వేత్త ప్రకాశ్ భటియా సహకారంతో కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. బాపూజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన నల్లపోచమ్మ అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ ఽసంఘం ప్రతినిధులు అనీల్ గౌడ్, టింకూగౌడ్, శశి,రవి, అజిత్, దుర్గయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఆస్థులు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత శ్రీగణేష్



లాల్ బజార్ మహంకాలి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న బిజెపి నేత శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

ఆలయ నూతన కమిటీ ప్రతినిధులు,ధర్మకర్తలు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం 7వ వార్డు లాల్‌బజార్‌లోని మహంకాలి దేవాలయ నూతన కార్యవర్గ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆలయ స్థలం అక్రమణకు గురికాకుండా ప్రతే ్యక చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆస్థులు కాపాడడం కమిటీ, భక్తుల కనీస ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సీఆర్ మజ్దూర్ యూనియన్‌లో చేరిన సీసీ.ఎస్.డైరెక్టర్

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

దక్షిణ మధ్య రైల్వేలోని సీసీ.ఎస్.ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి డైరెక్టర్‌గా విజయం సాధించిన మహేశ్ శుక్రవారం మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్ రావ్,అధ్యక్షులు కె.శ్రీనివాస్‌ల సమక్షంలో మజ్దూర్ యూనియన్‌లో చేరారు. మహేశ్‌కు శాలువకపి ్ప పూలమాలలతో ఘనంగా సత్కరించి మజ్దూర్ యూనియన్‌లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నేతలు మురళీధర్, ఉదయ భాస్కర్, వరప్రసాద్, కృష్ణ,ఖాజా బాబు, స్వామి, నరి ్సంహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరాన్ని ప్రతి ఒక్కరూ దర్శించి తరించాలి



అయోధ్యకు వెళ్ళే భక్తులతో రాజేశ్వరారవు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

అదిపురుషుడైన శ్రీరాముడు కొలువు తీరి ఉన్న అయోధ్య భవ్య శ్రీరామ మందిరాన్ని ప్రతి ఒక్కరూ దర్శించి తరించాలని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి అయోధ్యకు వెళ్ళే భక్తులను శుక్రవారం వడ్డేపల్లి రాజేశ్వరారవు కలిశారు. నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు, రామ భక్తులు ఉప్పల చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో అయోధ్యరామ్‌లల్లా దర్శనం కొరకు బయలుదేరుతున్న సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరారవు ఘన స్వాగతంతో సాగనంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అయోధ్యలోని భవ్య శ్రీరామ మందిర నిర్మాణం కల జనవరి 22న నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అయోధ్యలోని రామ్‌లల్లా దర్శనానికి ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేశారని అన్నారు.కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు పిట్ల మనోహర్, సీనియర్ నాయకుల డాకయ్య, బీజేపై ఎం అసెంబ్లీ కన్వీనర్ ఇ.సాయి, బిజెపి నాయకులు, రామ భక్తులు పాల్గొన్నారు.

## మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి

**-మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**



ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న రంగారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

పటేల్ కుంట పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించి మరింత అభివృద్ధి చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తామని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పేర్కొన్నారు. ఈనాడు కాలనీలో గల పటేల్ కుంట పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం మాధవరం రంగారావు సందర్శించి పార్కు కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్‌లో ఉన్నటువంటి పరికరాలు సరిపోవడం లేదని మరింత విస్తరించి అందరికీ ఉపయోగపడే విధంగా పార్కును అభివృద్ధి పరచాలని కోరారు. పార్కు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని రంగారావు దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్ళి పటేల్ కుంట పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు భీమయ్య, వెంకటరెడ్డి, రాములు, కృష్ణ, శేఖర్‌యాదవ్, గిరిబాబు, సురేష్‌ముదిరాజ్, కృష్ణమూర్తి, చందు, ప్రకాష్, దుర్గా పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు కృషి

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అస్‌బెస్టాస్ కాలనీలోని శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులకు శుక్రవారం గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఐడెంటిటీ కార్డుల పంపిణీ చేశారు. ప్రగతినగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షులు వీరన్నగప్ప, అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు మోహనరావు, నర్సింహా, ప్రధాన కార్యదర్శి కాశిం, శ్రీను, ఆగంరెడ్డి, ఆరోగ్యం, కమిటీ సభ్యులు శ్రీను, రవి, చంద్రయ్య, తిరుపతిరావు, హరిబాబు, కృష్ణారావు, ఆంజనేయులు, రాంబాబు, శివకుమార్, నర్సింహా, గణేష్, దుర్యోదన, సంజీవరావు, కాంగ్రెస్ నాయకులు శివ,కన్నారావు, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులకు వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు



సికింద్రాబాద్ స్టేషన్ వద్ద అయోద్యకు వెళ్లుతున్న మల్కాజిగిరి బిజేపీ నాయకులకు వీడ్కోలు పలుకుతున్న రాంచందర్‌రావు తధితరులు

**మెట్టుగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

అయోధ్య రామందిరానికి వెళ్లుతున్న మల్కాజిగిరి బిజేపీ నాయకులకు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బిజేపీ శ్రేణులతో కలిసి వీడ్కోలు పలికి వారిని అభినందించారు.అయోధ్యకు వెళ్లుతున్న వారితో ఆయన మాట్లాడి రైలును జెండా ఊపి వీడ్కోలు పలికారు. ప్రతి ఒక్కరు బాలరాముడిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మల్లాపూర్‌లో బాటసారులకు అన్నదాన కార్యక్రమం

**నాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** నాచారం, మల్లాపూర్ అగర్వాల్ సమాజ్ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం మల్లాపూర్ ప్రదాన రోడ్డులో బాటసారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మందికి ప్రతి నెల మాదిరిగానే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాచారం, మల్లాపూర్ అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు ప్రదీప్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి ప్రతిక్‌నాసరియా, ఉపాధ్యక్షులు సునిల్ అగర్వాల్ పేర్కోన్నారు. అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న అనే నినాదంతో తాము ప్రతి నెల తమ అగర్వాల్ సమాజ్ శాఖ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో ఎంతో సంతోషం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కొవిందరామ్ అగర్వాల్, కోషాదికారి సత్యనారాయణ, కన్వీనర్లు సురేష్ జిత్‌పురియా,ప్రవీన్ జాగ్నెవాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**మాజీ ప్రధాని పీవీకి భారతరత్నతో గౌరవించడం సంతోషంగా ఉంది**

**- మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు**

**తార్నాక, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ నర్సింహ్మారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు పేర్కోన్నారు. ఈ మేరకు ఆయన తార్నాకలోని ఆయన నివసంలో మాట్లాడుతూ పీవీకి భారతరత్న ఇచ్చిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోది, రాష్ట్ర బిజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలన్నారు. ఈ పురస్కారంతో పీవీకి సరైన గౌరవం దక్కిందన్నారు. విశిష్ఠ పండితుడు, రాజనీతజ్ఞుడిగా పీవీ దేశానికి వివిధ హోదాల్లో విస్తృతంగా సేవందించారని గుర్తు చేశారు. అప్పుల భారతాన్ని అభివృద్ధి వైపు నడిపిన పీవీ గొప్పనాయకుడన్నారు. బీజేపీ పీవీకి తగిన గుర్తింపు నివ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శిగా వరుణ్ రాహుల్



వరుణ్‌రాహుల్‌కునియామకపత్రాన్ని అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర యాక్టింగ్ ఆర్గనైజర్ ఎం.జితేందర్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆలిండియా కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శిగా చిక్కడపల్లికి చెందదిన కెప్టెన్ ఆకెళ్ళ వరుణ్‌రాహుల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ జాతీయచీఫ్ ఆర్గనైజర్ లాల్ జి దేశాయ్ పేరుతో జారీ చేసిన నియామకపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర యాక్టింగ్ ఆర్గనైజర్ ఎం.జితేందర్ చేతులమీదుగా శుక్రవారం వరుణ్‌రాహుల్ అందుకున్నారు. ఈ సందర్భంగా వరుణ్‌రాహుల్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలలో పార్టీవిజయానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రవేశపెటిన్టన 6 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసకెళ్లి విస్తృతంగా ప్రచారం కావడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన నియామకానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వరుణ్‌రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు రత్నం లింగాల,షేక్ నాగుల్, నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ వినాశకరమైన కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తూ ఈ నెల 16న దేశ వ్యాప్త భారీ సమ్మె నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రాష్ట్రంలోని అని ్న జిల్లాల రవాణా రంగ కార్మికులను ఆయన కోరారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమై 16న అంగన్‌వాడీ సెంటర్ల ను మూసివేసి సమ్మెలో పాల్గొనాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సాయీశ్వరీ, నందూరి కరుణకుమారి, ఎఐటియుసి జాతీయ కార్యదర్శి డా.బి.వి.విజయలక్ష్మి పిలుపునిచ్చారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బి.వెంకటేశం

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : మాజీ ఎమ్మెల్యే



చెక్కును అందజేస్తున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త;** ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కు అండగా ఉంటామని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్నారు. శుక్రవారం నాడు మోమిన్‌పేట్ మండల పరిధిలోని గోవిం దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మహమ్మద్ జాహుర్ గతంలో మరణించాడు పార్టీ నుండి సభ్యత్వం తీసుకోవడం తో మృతుడు కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వానికి సంబంధించిన రూ, 2, లక్షల రూపాయాలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## యువకుడు మిస్సింగ్ .. కేసు నమోదు

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని కంక ణాపల్లి తాండకు చెందిన మూడవత్ గణేష్, వయస్సు 20, సం వత్సరాలు టైల్స్ పని చేసి జీవనం కొనసాగిస్తుండని ఈనెల 2న, ఇం టి నుంచి వెళ్ళి ఇంటికి ఇంత వరకు తిరిగి రాలేదని చుట్టు పక్కల గ్రామాలల్లో బంధువుల్లో వెతికిన ఎక్కడ అచూకి లభించలేదని తండ్రి రవినాయక్ శుక్రవారం నాడు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశా డు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,

## గ్యాస్ అర్హులను పకడ్బంధీగా గుర్తించాలి

**తహసీల్దార్ ప్రవీన్‌కుమార్**

**బంట్వారం, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :** గ్రామాల్లో ఎల్పీజీ గ్యాస్ లబ్ధిదారులను త్వరగా గుర్తించాలని, గ్రామ ప్రత్యేకాధికారి, తహసీ ల్దార్ ప్రవీన్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం యాచారం గ్రామంలో గ్యాస్ అర్హుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా విద్యు త్తు, వంటగ్యాస్ పైన వివరాలు సేకరించడం జరుగుతుందని చెప్పా రు. ప్రజలు తమ దరఖాస్తులో ఇచ్చిన ప్రకారం వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందించాలని ఆయన చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు గ్యాస్ లబ్ధిదారులన ు పరిశీలించి, త్వరలో ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. గ్రామాల్లో ఇదే కాక గ్రామాల్లో తాగునీరుకు ఎలాంటి సమస్యలు తలేత్తకుండా చూడాలని తెలియజేశారు. విద్యు త్ దీపాలు పారిశుధ్యం లాంటి సమస్యల ు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యల ు పరిష్కరించాలని సూచించారు. ఇవే కాక గ్రామాల్లో హరి త హారం మొక్కలను సంరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో బాలయ్య, పంచాయతీ కార్యదర్శీ శేఖర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ పోరాటాలు




సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ జిల్లా కన్వీనర్

**కొడంగల్, ఫిబ్రవరి 9ప్రభాతవార్త** విద్యార్థుల సమస్యలపై పోరాటంలో ఏబీవీపీ ఎల్లప్పుడు ముందుం టుందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరి ష్‌రావ్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏబీవీపీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హ జరైయ్యారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కొడంగల్ పట్టణ నూతన కమి టీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా ప. పవన్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా జె. అంజి, ఎం, నిఖిల్, సంయుక్త కార్యదర్శిగా ఎస్. పవన్, ఖేల్ కన్వీనర్‌గా జి, కేశవులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కన్వీన ర్ మాట్లాడుతు ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్గనైజే షన్‌గా కొనసాగుతుందన్నారు. విద్యార్థుల సమస్యల కోసం పోరాడు తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పట్టణ ప్రధాన కార్యదర్శి జగదీష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన చైర్మన్



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ నారపల్లిలోని 16 వ వార్డులో స్పెషల్ శానిటేషన్ పనులను శుక్రవా రం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో పరిశుభ్రత, పచ్చదనంతో ఉండే విధంగా తగిన చర్య లు తీసుకుంటున్నామని చైర్మన్ తెలిపారు. రోడ్డు ప్రక్కన పిచ్చిమొక్క లు, మట్టిదిబ్బలను మున్సిపల్ సిబ్బందిచేత తొలగింపజేశారు. స్థాని కులు ప్లాస్టిక్ వాడొద్దని, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జూట్ బ్యాగులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, పారిశుద్ధ్య సూపర్ వైజర్ వాణి, పర్యావరణ ఇంజనీర్ సాయి తేజ, సూపర్‌వైజర్లు వినోద్, సాయి సుబాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన గురువారం రాత్రి మండల కేంద్రం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దాతాపూర్ గ్రామానికి చెందిన మాలీస్ వెంకట్‌రెడ్డి(45) నవాబ్‌పేట నుంచి స్వాగ్రామం మోటారు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో దాతాపూర్ నుంచి నవాబ్‌పేట వైపు వస్తున్న ఆటో, బైక్‌లు బలంగా ఢీకొన్నాయి. దీంతో తీవ్రగా యాలకు గురైన వెంకట్‌రెడ్డిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారిం చారు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమా దం జరిగిన ఉదాంతాని పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ భరత్‌బూషన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుడి కుటుంబాకి ఆర్థిక సాయం

**మర్పల్లి, ఫిబ్రవరి 09ప్రభాతవార్త :** మర్పల్లి మండల కేంద్రాంలోని పంచాలింగాల్ గ్రామానికి చెందిన మంగళి మల్లయ్య అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చేందాడు. అట్టి విషయాన్ని తెలుసున్న ఎస్, కే, ఆర్ ట్రస్ట్ చైర్మెన్, జిల్లా గ్రాంథాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి శుక్రవారం నాడు మృతుడి అంత్యక్రియలకు 5000 వేల రూపాయల పంపగా, స్థానిక నాయకుడు హరి కిషన్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృత్యుడి కుటుంబాని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాండు, వేంకట్, సాయ్యద్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



కుష్టు వ్యాధి గోడ పత్రిక విడుదల చేస్తున్న వెంకట్‌రత్నం

## ధనవంతమైన వ్యక్తిగా ఎదగాలంటే ఆరోగ్య సూత్రాలు తప్పనిసరి పాటించాలి

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఎచ్. వెంకట్‌రత్నం**

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త;** సమాజంలోని ప్రతి వ్యక్తి ధనవంతుడుగా ఎదగాలంటే తప్పనిసరిగా ఆరోగ్య సూత్రా లు పాటించాలని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఎచ్ వెంకట్‌రత్నం అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధి నిర్మూలన వారోత్సవాల సం దర్బంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. ఆరోగ్యమనేది తమ చేతులలోనే ఉందని సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ జీవితంలో రోగాలు లేని వారే గోప్ప ధనవంతుడు అవుతాడన్నారు. అనంతరం ఏఎన్యం ప్రభావతి మాట్లాడుతూ. సమాజంలోని ప్రతి వ్యక్తికివచ్చే జబ్బులు ఆరోగ్య సూత్రాలు పాటించకపోవడం వల్లే రోగాలు వస్తు న్నా యన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు దినచర్యలో నిమగ్నమై తమ ఆరోగ్యాలను సులువుగా తీసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురై తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నాడని ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడుటకు ఆరోగ్యమొకటే ముఖ్యమని అందుకని ప్రతి మానవుడు ప్రతి సందర్బంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ జీవించా లన్నారు. అప్పుడే వ్యక్తి యొక్క ఆర్థిక పరిపుష్టి జరుగుతుందన్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన గోడ పత్రిక విడుదల చేశారు. పాఠశాల ఉపాధ్యాతయులు డి. వేణుగోపాల్, పి. రాంచెంద్రయ్య, విజయ, ఫరుక్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు,

## న్యాయ యాత్రను విజయవంతం చేయండి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగనరసింహులు యాదవ్**



నందిగామలో విలేకరులతో మాట్లాడుతున్న జంగనరసింహులు యాదవ్

**నందిగామ, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :** గ్రామీణ ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ఈ నెల 11వ తేదీన నందిగామ మండలానికి చేరుకోనున్న నేపథ్యంలో ఆయనకు మం డలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు నాయకులు ఘన స్వాగతం పల కాలని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగనరసింహులు యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చేపట్టిన ఈ న్యాయయాత్ర ఫిబ్రవరి 11న మండలంలోని చేగూరు, వెంకమ్మగూడ వీర్లపల్లి అప్పరెడ్డి గూడ మీదుగా సాయంత్రం 6 గంటలకు నందిగామకు చేరుకుంటుం దన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. న్యాయయాత్రలో చల్లవంశీచందర్‌రెడ్డి వెంట కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లాలల కు చెందిన పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొటు న్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లె శంకర్‌గౌడ్ ఎంపటిసిలు కొమ్ము కృష్ణ దేపల్లె కుమారస్వామిగౌడ్, చంద్రపా ల్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పురుషోత్తంరెడ్డి జితేందర్‌రెడ్డి మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి పలుసు బుచ్చయ్య ధరూర్ సతీష్ పాటిల్ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ గుండాల స్వాములయ్య తులసి రామ్ బౌహాన్ పాండు ఆకుల జ్ఞానేశ్వర్ నవపేట్ రవీందర్‌గౌడ్ కుందారం వెంకటరెడ్డి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మౌలా అలీ హాజ్రత్ షా ఖలందర్ బాబా దర్గా రహ ఉర్సు ఉత్సవాలు



**తలకొండపల్లి, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉర్సు ఉత్సవాలకు కల్వ కుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తన వంతుగా 5000 వేళ్ల రూపాలయాలు ఉర్సు నిర్వాహకులకు అందజేశారు. అనంతరం 3వ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా మనుషులంతా ఒక్కటే అనే విధంగా ప్రతి ఒక్కరూ జీవించాలి. కులాలు మతాలు వేరువేరు కావచ్చు కానీ దేవుడు ఒక్కడే. ప్రతి మత గ్రంథాలు చెబుతున్నది ఒక్కటే ఈ ప్రపంచానికి మూలం దేవుడు ఒక్కడే అని అన్నారు. కాబట్టి మనుష్యులంతా సోదర భావంతో మెలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ మౌలానా అబ్దుల్ కరీం పాష, ఖాద్రీ దర్గా ముతపల్లి మహ్మద్ అబ్దుల్ నయీం ఖాద్రీ మహమ్మద్ అబ్దుల్ రహీం పాష ఖాద్రీ ఫవార్ ఉర్ రెహమాన్ తమేవార్ ఫరుకీ ఇసాక్ అలీ, అలీమ్ హాజీబాబా జాఫర్ నసీర్ దస్తగిరి అరిఫ్ మహీబూబ్ చాంద్ పాషా హాజీ ఖాజా మైనుద్దీన్ మహ్మద్ అబ్దులా రాజేందర్‌రెడ్డి కల్లకోలు యాదగిరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటకలోని వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**తలకొండపల్లి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)** తలకొండపల్లి మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మర శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్నెంకొండలోగల వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్నాటక రాష్ట్రంలోని దేవసూర్ గ్రామంలో గల వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. శుక్రవారం అమవాస్య కావడంతో దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వెల్లినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయన వెంట పడకల్ మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్ విద్యాకమిటీ చైర్మన్ లక్మయ్య, వార్డు సభ్యులు రాజమౌని జంగయ్య నాయకులు పులిజాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య

## కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఎంతో అవసరం

**గడువు ముగిసిన కార్డులు రెన్యూవల్ చేసుకోవాలి**

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య**

**పరిగి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :** భవన నిరా ్మణ రంగంలో పనిచేసు న్న కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఎంతో అవసరమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా న్యాక్ (నేషనల్ కన్ స్ట్రక్షన్ ఆఫ్ అకాడమి ) అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య అన్నారు. జన్ సహన్ మరియు అంకిత ఫౌండేషన్ సహకారంతో న్యాన్ (నేష నల్ కన్ స్ట్రక్షన్ ఆఫ్ అకాడమి ) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు పరిగి పట్టణంలో జరుగుతున ్న 15 రోజుల స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగ తులను తాండూర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శశివర్ణతో కలిసి పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న లేబర్ ట్రెనింగ్ తరగతులు సదిని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రసుతం మారుతున్న కాలానికి అనుగుణం గా నిర్మాణాలు చేపట్టాలంటే ఇలాంటి శిక్షణ తీసుకోవాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగిన కార్మికులు శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యం పెంపొందించుకోవ చ్చాన్నారు. శిక్షణ కాలంలో మధ్యాహ్నం భోజన వసతి కల్పించి రూ. 300 భృతి ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్‌సాహస్ మరియు అంకిత ఫౌం డేషన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్‌కుమార్ న్యాక్ ట్రెనింగ్ ఇంచార్జి ప్రసాద్ సీని యర్ ఫ్యాకల్టీ రాజయ్య తదితరు పాల్గొన్నారు.

## 11న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

**యాచారం ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల శంషాబాద్ నందు 11ఫిబ్రవరి 2024 ఆదివారం ఉదయం 11 గంటల కు ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష జరగనుందని ప్రిన్సిపాల్ కూకుట్ల యాదయ్య తెలియజేశారు. ఈ పరీక్షకు ఇప్పటికే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం జరిగిందని హాల్ టికెట్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శంషాబాద్ ప్రవేశపరీక్ష కేంద్రంగా ఉన్నట్లయితే వారు యాచారం మండల కేంద్రంలోని డేవిడ్ మెమోరియల్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు హాజరై పరీక్ష రాయవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను సకాలంలో పరీక్ష కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, హాల్ టికెట్ , పెన్ను, పెన్సిల్, ప్యాడ్ వంటి మరిచిపోరాదని ఒకవేళ హాల్ టికెట్లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే తగు ఆధారాలు చూపించి మార్చుకునే అవకాశం కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## యాచారంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ఎంపిపి సుకన్య భాష**



యాచారంలో పారిశుధ్యం పనులను పరిశీలించిన ఎంపిపి, ఎంపిడివో

**యాచారం ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** యాచారంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిపి సుకన్య భాష పేర్కొన్నారు. శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్య క్రమంలో భాగంగా యాచారం ప్రభుత్వ పాఠశాలలో ఎంపిపి కొప్పు సుకన్య భాషా ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో కలిసి పాఠశాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో , ఎంఈఓ, జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయ బృం దం , ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ యూనివర్శిటీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**బీజేపీ నేత సుదర్శన్ రెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త:** విద్యార్థుల ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్న అనురాగ్ యూనివర్శిటీ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన ఏబీవీపీ అరెస్టు చేయడం అన్యాయమని ఎంపీపీ వై. సు దర్శన్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీ వద్ద ఆందోళన చేపట్టిన ఏబీవీపీ నాయకులను శుక్రవారం పోచారం ఐటీసీ పోలీసులు అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఏబీవీపీ నాయకులను పరామర్శించారు. ఆత్మ హత్యకు యత్నించిన విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని అన్నారు. ఏబీవీపీ నాయకులను పరామర్శించిన వారిలో బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండె నరేశ్, బస్వరాజ్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వీరారెడ్డి పాల్గొన్నారు.

## తాలుక స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలం లోని ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తాలుక స్థాయి క్రిడా పోటీలకు ఎంపికైనట్లు పీఈటి లక్ష్మయ్య శుక్రవారం తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒక్కరు, జిల్లా పరషత్ ఉన్నత పాఠశాల చౌదరిగూడ నుంచి ముగ్గురు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ఎల్కిచర్ల నుంచి ఒక్కరు ఎంపికైపట్లు ఆయన పెర్కొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి తాలుక స్థాయికి ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్బబంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జి.డి సతీష్‌కుమార్

## నూనె దినుసుల పంట సాగుపై రైతులు దృష్టి సారించాలి

**షాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రైతులు నూనె దినుసుల పంటలపై దృష్టి పెట్టాలని భారతీయ నూనె గింజల పరిశోధన ప్రిన్సి పాల్ డాక్టర్ జి.డి సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని తిర్మలాపూర్ గ్రామంలో భారతీయ నూనె గింజల పరిశోధన రాజేంద్రనగర్, హైదరాబాద్, సేవా స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 180మంది రైతులకు కుసుమ విత్తనాలను నూనె గింజల సాగు ప్రోత్సా హం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులకు కుసు మ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజ మాన్యంపై ముఖ్యంగా తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పంట ఎదుగుదల, దిగుబడిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సేవాస్పూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, డాక్టర్ మంగేష్‌దూబే, డాక్టర్ ఖురేషి, డాక్టర్ సురేష్, డాక్టర్ జవహర్, సుగుణమాల ఉత్పత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు లింగం, డైరెక్టర్లు మల్లారెడ్డి, అంజయ్య, యాదవరెడ్డి, రాజు, శేఖరయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి నిస్వార్ధంగా పనిచేశా

**-పార్టీకి మోసం చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం**

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి**



మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** గత శాసనసభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నిస్వార్ ్ధంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 1998లో స్వర్గీయ ఇంద్రారెడ్డితో పాటు గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరనన్నారు. 2000లో గ్రామ సర్పంచ్‌గా, 2006లో ఎంపీటీసీగా, 2019లో జడ్పీటీసీగా కాంగ్రెస్ పార్టీ బీఫాం మీద పోటీ చేసినట్లు తెలిపారు. 2018శాసనసభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం మొత్తం తిరిగి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేశానని, 2023 ఎన్నికల్లో షాబాద్ మండలానికే పరిమితం చేశారన్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా తనపై కొంతమంది పార్టీకి మోసం చేశానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పార్టీకి మోసం చేయా లనుకుంటే ఎన్నిలకు 15రోజుల ముందు మద్దూర్ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, సోలిపేట్, హైతాబాద్ మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, ఖాజమియా, శంకర్‌పల్లి మండలం పీఏసీఎస్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మల్కాపూర్ అడ్వకేట్ యాదిరెడ్డి లాంటి వారిని పార్టీలోకి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఉందుకు తీసుకువస్తానని ప్రశ్నించారు. నాపై తప్పుడు ప్రచారం చేసే వారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సీని యర్ నాయకుడినైన తనకు నామినేటెడ్ పదవిని అడ్డుకోవడానికి ఇలాంటి చౌకబారు ప్రచారాలను తెరలేపారన్నారు. పార్టీకి దుష్ప్రచారం చేస్తే షాబాద్ మండలంలో 1890ఓట్లు, తన సొంత గ్రామంలో కాంగ్రెస్‌పార్టీకి ఏ విధంగా లీడ్ వస్తుందని ప్రశ్నించారు. ఇతర పార్టీలకు మద్దతు చేసినట్లు ఆధారాలు ఉంటే నిరూపించండి అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ చిన్నారెడ్డి గత నెల 23న షోకాజ్ నోటీసులు ఇస్తే వారికి సమాధానం కూడా ఇచ్చానని, దానితో పార్టీ పూర్తిగా సంతృప్తి చెందిందన్నారు. ఈకార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పం చులు జనార్దన్‌రెడ్డి, ఆంజనేయులు, నాయకులు చేవెళ్ల స్వామి, రాజ శేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, మాణిక్యం, శ్రీనివా స్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కిషోర్‌నాయక్, క్రిషా ్ణరెడ్డి, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి గొట్లపల్లిలో శివపార్వతుల జాతర ఉత్సవాలు

**పెద్దేముల్, పిబ్రవరి 9, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గొటపల్లిలో ఈ నెల 10 నుంచి నిర్వహించే శివపార్వతుల జాతర ఉత్సవాలలో భాగంగా ఈ నెల 10న (నేడు) శనివారం ఉదయం అభిషేకం, పూర్ణహుతి పూజ, 11న ఆదివారం రుద్రాభిషేకం, హనుమాన్ పూజ, నవగ్రహ పూజ, మద్యాహ్నం 2-00 గంటలకు శివపార్వతుల గంగ స్నానం, 12న సోమవారం ఉదయం 5-00 గంటలకు పల్లకీసేవా, 6-00 గంటలకు అగ్నిగుండం, 11-00 గంటలకు బోనాలు, మద్యా హ్నం 12-00 గంటలకు శివపార్వతుల కల్యాణం గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, పూజారి మల్లప్ప తెలిపారు.

## నాగారం మున్సిపల్ తై బజార్ వేలం 43 లక్షల 10 వేలు

**కీసర, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** నాగారం మున్సిపల్ తై బజార్ వేలం 2024-25వ సంవత్సరంకు గాను మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. తై బజార్ వేలం పాటను ఎన్. క్రిష్ణారావు 43 లక్షల 10 వేల రూపాయలకు అత్యధికంగా దక్కించుకోవడం జరిగింది. గత సంవత్సరం 33 లక్షల 3 వేల రూపాయలకు కేటాయించగా ఈ సంవత్సరం సుమారు 10 లక్షలు అత్యధికంగా పాడి దక్కించుకున్నారు. 2024=25వ సంవత్సరంకు గాను చికెన్, మటన్ షాపులలో వ్యర్థాలను సేకరించి వేలం పాటను 5 లక్షల 12 వేల రూపాయలకు ఫేక్‌చంద్ దక్కించుకున్నారు. గత సంవత్సరం ఈ వేలం పాటను 3 లక్షలకు దక్కించుకోగా ఈ సారి 2 లక్షల 12వేలు అధికంగా వేలం పాటను పాడి దక్కించుకున్నారు. అనంతరం వేలం పాటను దక్కించుకున్న వారిని చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్, మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కౌకుట్ల క్రిష్ణారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




తై బజార్ వేలం పాటను దక్కించుకున్న క్రిష్ణారావును సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT, AT :: L.B.NAGAR**
**M.V.O.P.NO. 110 OF 2023**
**BETWEEN:-**
**Kotta@Kotha Mallesh ...Claimant**
**AND**
**Smt. Bandaru Suseela & Others ...Respondents/Defendants**
To,
1. Smt. Bandaru Suseela, W/o. B. Venkateswar Rao, Aged about 39 years, Occ: Owner of Baleno Car Bearing No. TS 07 HJ 9359, R/o H.No.3-9-124/125, Plot No. 24, CR Enclave, Sailajapuri Colony, Sahara Estates, Mansoorbad, RR district 068.
2. Kavali Jagan, S/o.Kavali Ramulu, Aged about 40 years, Occ: Driver of Baleno Car Bearing No. TS 07 HJ 9359, R/o. Plot No. 4, Balaji Nagar, Road No. 3, Mansoorbad, Ranga Reddy District.
**...Respondents No.1 & 2**
Please take notice that the above named Claimant had filed the above MVOP for grant of Compensation against Both of You and another before the above said court and the case is posted on 01-03-2024 for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 01-03-2024 at 10.30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
**M/s. Aellaboina Srinivas, GAFAR MAHAMMAD (AP 881/2008), Advocates and Associates, O/o. H.No.5-8-352/144, 1st floor, Raghavaratna Towers, Abids, Hyderabad. (99493-10903)**
**Counsel for the Claimant.**

# ఉపాధి పథకం అక్రమాలపై ఆగ్రహం



ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

## గ్రామాల్లో ఉపాధి సిబ్బంది చేతివాటం
## ప్రజావేదికలో కూలీల ఆరోపణ
## అక్రమాలపై చర్యలు తీసుకోవాలి-ఎంపీపీ

**కొడంగల్,ఫిబ్రవరి 9(ప్రభాతవార్త)** కొడంగల్ మండల పరిధిలో గత ఏడాది ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలపై ఉపాధి కూలీలు,ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పలు గ్రామాల్లో ఉపాధి సిబ్బంది చేతివాటం ప్రదర్శించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కొడంగల్ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు.ఉపాధి హామీ పనులపై బహిరంగ విచారణ చేపట్టారు.01.04.2022 నుంచి 31.2.2023 వరకు మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో రూ.7కోట్ల11 లక్షలతో 1011 పనులు చేపట్టినట్లు రికార్డు చేశారు.ఈ పనులపై సామాజిక బృందాల సభ్యులు ఈనెల 1 నుంచి 8వ తేది వరకు గ్రామాల్లో పర్యటించి పనులపై విచారణ చేపట్టారు.గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు వివరించారు.వీటికి సంభందించిన బహిరంగ విచారణ శుక్రవారం కొడంగల్‌లో జరిగింది.ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అద్యక్షతన జరిగిన ప్రజావేదికలో ఏపీడీ సరళ,అంబుడ్స్ మెన్ రాములు,అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ భార్గవి పాల్గొని ఉపాధి పనులపై విచారణ చేపట్టారు.పలు గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు చేతివాటం ప్రదర్శించినట్లు బహిర్గతమైంది.చేయని పనులకు బిల్లులు చెల్లించారని చనిపోయిన కూలీల పేరు మీద పనులు చేశారని,మట్టి కొట్టకుండానే బిల్లులు తీసుకున్నారని మంజూరీ కంటే ఎక్కువగా బిల్లులు చెల్లించారని,మెజర్‌మెంట్‌లో భారగా తేడాలు ఉన్నాయని,హరితహారం పథకంలో మొక్కలు నాటకుండానే బిల్లులు చెల్లించారని,సర్వే నెంబర్ పట్టాదారు పాసుపుస్తకాలు లేకుండానే పనులు చేసినట్లు రికార్డు చేసి అవినీతికి పాల్పడ్డారని సామాజిక తనిఖీ బృందం సభ్యులు పేర్కొన్నారు.కూలీ పనులకు రాని వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి ప్రభుత్వాన్ని మోసం చేశారని వివరించారు.మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామానికి చెందిన కూలీలు ప్రజావేదికకు వచ్చి గ్రామంలో జరిగిన అవకతవకలపై అధికారులకు ఫిర్యాదు చేశారు.గ్రామంలో ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు.ఈవిషయం సామాజిక తనిఖీ బృందం సభ్యులు విచారణలో తేలిందని అధికారులకు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ మాట్లాడుతు అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ పారదర్శకంగా జవాబుదారిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పాండు,ఏపీఓ రాములు,ఉపాధి హామీ సిబ్బంది,వివిధ గ్రామాల ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న మల్కాజ్‌గిరి డిసిపి పద్మజా, అధికారులు, ఆలయ కమిటీ ఛైర్మన్, ఇఒ, సభ్యులు,తదితరులు

## మార్చి 6 నుంచి 11వ తేదీ వరకు శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగ నిర్వహించటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. మల్కాజ్‌గిరి డిసిపి పద్మజా, అధికారులు, ఛైర్మన్, సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగ మార్చి 6వ తేదీ నుంచి 11వరకు కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. 8వ తేదీన మహాశివరాత్రి పండుగ ఉంటుందని భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు సిద్దం చేయటం జరుగుతుందన్నారు. దైవ దర్శనం కల్పించటంలో సామన్య ప్రజలకు పెద్ద పీట వేస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలను వైభవంగ నిర్వహించటానికి తగు చర్యలు సంబంధిత అధికారులు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండ అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. 6క్యూలైన్లను సామాన్య భక్తులకు ఏర్పాటు చేసి వారికి ఇబ్బందులు కలుగకుండ చూడాలని ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్రదర్శనం, అభిషేకం టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలని మిషన్‌భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. 24గంటలు పారిశుద్యకార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసరాలు పరిశుభ్రంగ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండ తగిన రీతిలో బారికేడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. స్థానికంగ ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచాలని, అవసరమైన చోట మరుగుదొడ్ల మరమ్మతులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. నిరంతరంగ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. 24గంటల పాటు అంబులెన్స్‌తో పాటు అందుబాటులో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఒను కలెక్టర్ ఆదేశించారు. భక్తుల సౌకర్యం కోసం ఆర్టీసి బస్సులను అన్ని ప్రాంతాల నుంచి నడపాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. వయోవృద్ధులు,దివ్యాంగులకు ఇబ్బంది కలుగకుండ వైజంక్షన్ నుంచి దేవాలయం వరకు ఆటోలను, షటిల్ బస్సులను ఉంచాలని ఆయన సూచించారు. భక్తుల సౌకర్యం కోసం ఎక్కడికక్కడ సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసు శాఖ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్ని శాఖల సమన్వయంతో సమీకృత కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షించాలన్నారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో ఫైర్ ఇంజన్,అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓ రాజేశ్‌కుమార్, ఆలయ కమిటీ ఛైర్మన్ తటాకం నాగలింగం, ఆలయ ఈఓ నరేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ రంగంలో విద్యార్థులు ముందుకు సాగాలి

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఫార్మసీ రంగంలో విద్యార్థులు ముందుకు సాగాలని, అదేవిధంగా నర్సాపూర్ వైపర్ కళాశాలలోని ఆధునిక వసతులతో కూడిన ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ట్రాన్స్ లేషన్ మెడిసన్ నోవర్టిస్ ఇన్స్ ట్యూట్ ఫర్ బయో మెడికల్ రిసెర్చ్ డాక్టర్ జగన్నాథరావు పేర్కొన్నారు.నర్సాపూర్‌లోని వైఫర్ కళాశాలలో ఔషద్ 2024 అంతర్జాతీయ సదస్సును రెండు రోజులుగా నిర్వహించారు. కాగా శుక్రవారం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ట్రాన్స్ లేషన్ మెడిసన్ నోవర్టిస్ ఇన్స్ ట్యూట్ ఫర్ బయో మెడికల్ రిసెర్చ్ డాక్టర్ జగన్నాథరావు పాల్గొనగా కాన్నో ఇనిస్యూట్ ఫర్అడ్వాన్స్‌డ్ న్యూరో సైన్స్ యుఎస్‌ఏ డాక్టర్ రామకృష్ణా మెడూరి, మార్కెటింగ్ స్పెషలిస్ట్ బయో మెడికల్ డివైస్ గ్రాండ్ మాథ్యూస్ తైవాన్ ఎంఎస్ నాగలక్ష్మిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ఫార్మసీ రంగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. వైపర్ కళాశాలలో అనుభజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్ని ఆధునిక వసతులతో కూడిన ప్రయోగశాలలున్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని దాటుకుంటు ముందుకు వెళ్ళి విజయాలు సాధించాలని తెలిపారు. ఈ మేరకు కార్యక్రమంలో బాగంగా ఔషద్ సైం టిపిక్ సెషన్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్, హెచ్‌వోడి డాక్టర్ వనిత,ప్రోగ్రామ్ కన్వీనర్ జాహ్నవి, సంధ్య సామిరా,జాబిన్, ఎండి.ఫహియొద్దీన్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిత్వం పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన భార్గవి

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న భార్గవి అనే విద్యార్థిని శుక్రవారం మండల స్థాయిలో నిర్వహించిన కవిత్వం పోటీల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్థాయి కవిత్వం పోటీలకు ఎంపికైన బార్గవిని ఆమె తల్లిదండ్రులు కవిత ప్రభాకర్‌చారి, పాఠశాల ప్రానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

**గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజ్ఞాపూర్, గౌరారం గ్రామాల వద్ద రాజీవ్‌రహదారిపై అక్రమంగా ఇసుక డంపు చేసినట్లు సమాచారం తెలుసుకున్న సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇసుక డంపులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అక్రమంగా ఇసుక నిల్వ చేసిన ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదుచేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి సిఐ సైదాకు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు లేదా టాస్క్‌ఫోర్స్ అధికారులకు 9712667447, 8712667446 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## పాఠశాల విద్యార్థుల వ్యక్తిగత క్యాలెండర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండలంలోని పుల్‌నాయక్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వ్యక్తిగత క్యాలెండర్‌ను శుక్రవారం స్కూల్ కాంప్లేక్స్ ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల పోతారం(ఎస్) పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా క్యాలెండర్‌లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం క్యాలెండర్ ఏర్పాటుకు సహకరించిన దాత భూక్య సంపత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాఉలు శివప్రసాద్‌తో కలసి అభినందించి మాట్లాడుతూ విద్యార్థుల దృష్టి చదువుపై మల్లించేందుకు పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వార పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.చేరిన పిల్లల బాద్యత తీసుకుని వారిని ప్రయోజకులుగా చేసే బాధ్యత తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## దేశ కీర్తి ప్రతిష్టలను ఉన్నతస్థాయికి చేర్చిన గొప్ప వ్యక్తి పివి

### మాజీ పార్లమెంట్ సభ్యులు లక్ష్మీకాంతరావు,మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** భారతదేశ కీర్తి ప్రతిష్టను ఉన్నత స్థాయికి చేర్చిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని పివి నరసింహారావు అని మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం భారత ప్రభుత్వం పివి నర సింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పివి బహుభాష కోవిదుడని,గొప్ప పరిపాలన అధ్యక్షుడని, శాసనసభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులు నిర్వహించి పదవులకు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. ఆయన హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన వారు కావడం మనందరికి గర్వకారణమన్నారు.

**అధైర్య పడొద్దు భవిష్యత్తు మనదే...**

బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధైర్య పడవద్దని భవిష్యత్తు అంతా మనదే అని కార్యకర్తలకు ధైర్యం నూరిపోశారు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్.శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఓడిపోయామని కార్యకర్తలు నిరాశ పడవద్దని ఓటమి నేర్పిన పాఠాలతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తనను కలవాని వారికి ఎప్పటికి అందుబాటులో ఉంటానన్నారు.త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ గెలుపుకు ప్రతీ ఒక్కరు సైనికుల్లా పని చేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపితో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం తప్పా?

### కాంగ్రెస్ నాయకులు

**తొగుట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండల ఎంపిపితో అభివృద్ధి పను లకు శంకుస్థాపన చేయడం తప్పేంటిని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారు తొగుటలో విలేకరులతో మాట్లాడారు. ప్రోట్ కాల్ ఉల్లంఘన చేశారని బిఆర్‌ఎస్ నాయకుల మాట్లాడం సరికాదన్నారు. గత 10 యేండ్లలో మాజీ ఎంపి, ఎమ్మెల్యేలు చేయని పనులు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన 2 నెలలో రూ.3.33 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన అనంతరం పనులకు శంకుస్థాపన చేస్తే బిఆర్‌ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో పాగాల కొండల్‌రెడ్డి, బుర్ర నర్సింలు, కొంగరి నర్సింలు, చిక్కుడు బాలమల్లు, బుస నిరంజన్‌రెడ్డి, యెన్నం భూపాల్‌రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, జయరాజు, స్వామి, మహేష్ పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫ్రైడే డ్రైడే

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** గ్రామాల్లో దోమలను నివారించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించడం జరుగుతుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య పేర్కొన్నారు. శుక్రవారం పారి శుధ్య వారోత్సవాలలో భాగంగా చాట్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిబాబా, ఆశ వర్కర్ మమతతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఫ్రైడే డ్రైడే పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఉన్న సంపుల్లో, గోలెం, కుండలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. చాలా రోజులుగా నిల్వ ఉన్న నీటిలో తోక పురుగులు తయారై దోమల ఉద్భృతి ఎక్కువ అవుతుందని, అందుకోసం ప్రతి శుక్రవారం నిల్వ ఉన్న నీటిని తొలగించి శుభ్రం చేసుకోవాలన్నారు. దీనివల్ల దోమల ఉధృతి తగ్గి ప్రజలు వ్యాధుల భారిన పడకుంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం మంజుల, గ్రామస్తులు బిక్షపతి ఐలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పిఆర్‌టియు గజ్వేల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.లింగంగౌడ్‌ల ఆధ్వర్యంలో పిఆర్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు ఊడెం జైపాల్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్స్ పి.రామకృష్ణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, శివశంకర్, ప్రజ్ఞాపూర్ కాంప్లెక్స్ జిహెచ్‌ఎం ఎంఎన్‌ఓ శ్రీకృష్ణ, బస్వరాజ్, భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

## పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్.ఎస్.ఆర్ 2024 తుది ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ శశాంక గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ...ఎస్.ఎస్.ఆర్ 2024 కార్యక్రమంలో భాగంగా జనవరి 22 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లాలో ఎనిమిది జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 35లక్షల 91వేయ్యి987 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. తుది ఓటరు జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బూత్ లెవెల్ అధికారుల వద్ద, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించే తహసీల్దార్ కార్యాలయాలలో, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ జాబితా లిస్ట్‌ను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవచ్చని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటర్ జాబితా లిస్ట్‌ను అందజేస్తామని అన్నారు. గుర్తింపు లేని రాజకీయ పార్టీల వారు ఓటరు జాబితా లిస్ట్ కొరకు ఖర్చు భరించవలసి వస్తుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో చెక్ యూవర్ ఓట్ క్యాంపనియింగ్ ఉంటుందని తెలియజేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ధర్నా

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** విద్యార్థులను వేధించడంతో పాటు..అడగడానికి వచ్చిన తల్లితండ్రులను, విద్యార్థి సంఘం నాయకులను బెదిరించేందుకు వెనకాడడం లేరు ఆల్పోర్ పాఠశాల యాజమాన్యం హుస్నా బాద్‌లో విద్యహక్కు చట్టం నిబందనలకు విరుద్దంగా పాఠశాలను నడిపిం చడంతో పాటు అధిక ఫీజులు వసూల్లు చేస్తూ.. విద్యార్థులను మానసికంగా, శరీరకంగా వేదిస్తున్న ఆల్ఫోర్స్ పాఠశాల తీరుపై నియోజకవర్గ వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇటీవల ఆ పాఠశాల విద్యార్థిని అకార ణంగా ఉపాధ్యాయులు చితకబాదిన నేపధ్యంలో ఆ పాఠశాల ఎదుట ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్థన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం విద్యాశాఖాధికారులకు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్‌తో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ హుస్నాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యాశాఖ హక్కు ప్రకారం ఎలాంటి నిబందనలు పాటించకుండా,అర్హత లేని అధ్యాపకులతో బోదన చేస్తున్నారని మండిపడ్డారు.పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మరుగు దొడ్లు లేక పోగా విద్యార్థులకు కారణం లేకుండా మానసికంగా,శరీరకంగా వేదిస్తూ కార్పోరేట్ స్థాయిలో ఫీజులు వసూల్లు చేస్తున్నారని ఆరోపిం చారు.ఇటీవల అదేపాఠశాలలోని 5వ తరగతి విద్యార్థి విశాల్‌ను ఒక టీచర్‌తో పాటు ప్రిన్సిపాల్ చితకబాది అడగటానికి వెళ్లిన తల్లితండ్రులను,విద్యార్థి సంఘాలకు పాఠశాలకు సంబందం లేదని పాఠశాలకు సైతం సంబంధంలేని ఆ పాఠశాల అపర ప్రేమికులైన వ్యక్తులతో వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు ఫోన్లు చేయిస్తున్నారన్నారన్నారు.ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి వారి గుర్తింపు రద్దు చేయడంతో పాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్,చట్ల సమ్మయ్య,సిద్దుల సుమన్,కొమ్ముల శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నర్సాపూర్ మండల కమిటీ

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** టిఎస్‌యుటిఎఫ్ నర్సాపూర్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పద్మారావుల అధ్వర్యంలో టిఎస్‌యుటిఎఫ్ నర్సాపూర్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు టిఎస్‌యుటిఎఫ్ నర్సాపూర్ మండల నూతన అధ్య క్షులుగా కె.రవి, ఉపాధ్యక్షులుగా అస్రాషాహిన్, డాకియా, ప్రదాన కార్యదర్శిగా ఎస్‌కె.నాగుల్‌మీరా, కోశాధికారిగా కనకరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా గంగాధర్, కుటుంభ సంక్షేమ నిధి కన్వీనర్‌గా కెవిఆర్ నాయుడు,వోట్ పత్రిక కన్వీనర్‌గా రమేశ్‌రాజు, క్రీడా సబ్ కమిటీ కన్వీనర్ గా హెచ్.రవి, సాంస్కృతిక సబ్ కమిటీ కన్వీనర్‌గా కళారాములు, సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీనివాస్‌గౌడ్,రుస్తుంపేట కాంప్లేక్స్ కన్వీనర్ గా శ్రీహరి, కోకన్వీనర్ గా రాజు,బ్రాహ్మణపల్లి కాంప్లేక్స్ కన్వీనర్ గా వసురామ్, కోకన్వీనర్‌గా స్వాతి, రెడ్డిపల్లి కాంప్లెక్స్ కన్వీనర్ గా అప్పలనాయుడు, కోకన్వీనర్‌గా సుధాకర్,కార్యదర్శులు గా కృష్ణ,గీత. రంజిత్, శ్రీనివాస్. సురేఖ,రమాజ్యోతి, కల్పనాదేవి, కవిత, శ్రీరామ్మూర్తి నాయుడు, టిటిడబ్ల్యుయుఆర్ఎస్ విభాగం బాగ్యలత, రజిత,కెజిబివి విభాగం కవిత, మమత,టిఎంఆర్ఎస్ విభాగం సంతోష్, సంగమేశ్వర్,జిల్లా కమిటీ సభ్యులు శివశంకర్,యు. శ్రీనివాస్‌రావు, రమాకాంత్, శ్రీజ్యోతి, కిరణ్‌కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## హిందూ వాహిని రాష్ట్ర ఉపాధ్యాయ సహ ప్రముఖ్‌గా బాల్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హిందూ వాహిని రాష్ట్ర ఉపాధ్యాయ సహ ప్రముఖ్‌గా సిద్దిపేటకు చెందిన చల్ల బాల్‌రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదారాబాద్‌లోని హిందూ వాహిని ప్రాంతీయ కార్యాలయంలో రాష్ట్ర సంయోజక్ ఉప్పల రాజు బాల్‌రెడ్డి నియామకాన్ని ప్రకటించారు. హిందూ వాహిని కండువా కప్పి అభినందించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన హిందూ వాహిని ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ప్రజా పంపిణీ జరగాలి

**హుస్నాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ ప్రజలకు అందుబాటులోనే ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని పొట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దేవేంద్రనగర్ వాసులకు ప్రభుత్వం ప్రజా పంపిణీ ప్రతీ నెల పంపిణీ చేస్తున్నా ఇక్కడి ప్రజలు హుస్నాబాద్ ఆరెపల్లి,లేక పొట్లపల్లిలో తీసుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారని కావున వారికి అందుబాటులోనే రేషన్ అందజేయాలని కోరుతూ శుక్రవారం ఆర్డీవో బెన్‌షాలోమ్‌కు వినతి పత్రం అందజేశారు.

### ఆరోగ్యకరమైన డెజర్ట్‌లో మునిగిపోండి

చక్కెర మీఆరోగ్యానికి సమస్యలను కలిగిస్తుంది. ఇది మొత్తం శ్రేయస్సుపై హానికరమైన ప్రభావాలకూ దారితీస్తుంది. అందువల్ల చక్కెర తీసుకోవడం నియంత్రించడం చాలా ముఖ్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని గ్లూటెన్ రహిత బాదం కేక్‌ని ప్రయత్నించడం సిఫార్సు చేయబడినది. ఇదీ మీ ఆరోగ్యంపై తక్కువ ప్రభావంతో మీతీపి కోరికలను తీర్చుకోవడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది.బాదంపప్పు తీసుకోవడంవల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయనే సంగతి అందరికీ తెలిసిందే. విటమిన్‌ఇ, మెగ్నీషియం ప్రొటీన్, రిబోఫ్లావిన్ మరియు జింక్‌తో సహా 11ముఖ్యమైన పోషకాల పవర్‌హౌస్ బాదం.

## డ్రగ్స్‌పై అవగాహన

**ఇబ్రహీపట్నం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ప్రజల నుండి సహకారం అందినప్పుడే డ్రగ్స్ దందాను పూర్తి స్థాయిలో అరికట్టడం సాధ్యమవుతుందని గురునాయుడు అన్నారు.రోడ్డు భద్రత,మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా గురునానక్ ఇన్‌స్టిట్యూసన్స్ ఇబ్రహీపట్నం ఆధ్వర్యంలో అవగహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డ భద్రత ప్రాముఖ్యత,ట్రాఫిక్ నియమాల గురించి ప్రతి ఒక్కరు తెలుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మారయ్య,స్టాలిన్,డైరెక్టర్ వెంకట్‌రావు, శ్రీనాథ్‌రెడ్డి, పార్థసారధి తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులు ఆటల్లో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి: సీఐ



సంస్కృతిలో స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న సీఐ గోవర్ధనగిరి, ఎస్ఐ అశోక్, ఛైర్మన్ రమణారెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా తగిన గుర్తింపు లభిస్తుందని ఘట్‌కేసర ఇన్‌స్పెక్టర్ జి.గోవర్ధనగిరి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో శుక్రవారం సంకల్ప్ 2К24 వార్షిక స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. కళాశాల ఛైర్మన్ ఎవి.రమణారెడ్డి, ఎస్ఐ అశోక్, ప్రిన్సిపాల్స్‌తో కలిసి సీఐ క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని నిలమెట్టుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. క్రీడల్లో క్రమశిక్షణ, చిత్తశుద్దితో పాల్గొంటే విజయం లభిస్తుందన్నారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ సి.ఉదయ్‌కిరణ్, డాక్టర్ వై.శిరీష, కె.శివకేశవరెడ్డి, ప్రోగ్రామ్ కన్వీనర్ జి.మోహన్, పిజికల్ డైరక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశవస్వామి ఆలయంలో పురంధర దాసుల కీర్తనలు



స్వామివారి విశేష అలంకరణలతో పూజలు చేస్తున్న అర్చకులు

**కొడంగల్,ఫిబ్రవరి 9ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో పురంధర దాసుల కీర్తనలు భక్తులను ఎంతగానే ఆకట్టుకున్నాయి.శుక్రవారం పురంధర దాసుల ఆరాధనోత్సవాల్లో భాగంగా ఆలయంలో అర్చకులు అక్కి శ్రీనివాసామూర్తి,లోకూర్తి జయతీర్ద్ధాచారిల అద్వర్యంలో స్వామివారికి విశేష అలంరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పురంధర దాసుల ఆరాధన,స్వామివారి పల్లకి సేవ,పురంధర దాసుల ప్రవచనాలు చేపట్టారు.ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా కొత్తూర్ రామారావు,మురారి వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్ సమ్మె

### జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్



శామీర్‌పేటలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను విడుదల చేసిన జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పలువురు నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని దీన్ని నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్ సమ్మె జరుగుతుందని, రైతు సంఘాలు, కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ కోరారు. శుక్రవారం శామీర్‌పేటలోని గ్రామపంచాయతీ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఈ నెల 16న జరుగనున్న దేశావ్యాప్త గ్రామీణ బంద్ సమ్మె కరపత్రాలను ఆయన విడుదల చేశారు. సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎంయు) కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు విజయవంతం చేయటానికి కరపత్రాలను విడుదల చేసినట్లు సాయిలుగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతులకు, కార్మిక వర్గానికి వ్యతిరేకంగ ఉన్నట్లు విమర్శించారు. ఆర్థిక, మతత్వ విధానాల వల్ల ఫలితంగ ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. దేశంలో 80కోట్ల మంది వరకు పేదరికంలో ఉన్నారని ఆయన వివరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మోధీ ప్రభుత్వం రాయితీలు ప్రకటిస్తూ ప్రజలను మూడవ సారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడు వ్యవసాయంకు సంబంధించి చట్టాలను ఉపసంహరిస్తున్నట్లు రాతపూర్వకంగ హామీలు ఇచ్చినా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ స్థాయిలోనే నిర్వహించటానికి పాటుపడుతుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగ ఈ నెల 16న రైతు, కార్మిక సంబంధిత ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టటానికి దేశవ్యాప్త గ్రామీణ బంద్ సమ్మె జరుగుతుందని అందరు పాల్గొని విజయవంతం చేయాలని సాయిలుగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఇన్‌చార్జి సిహెచ్ దశరథ, జిల్లా రైతుసంఘం కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు డి.జంగయ్య, పి.చంద్రయ్య, ఎ.బాబు, డి.భూమయ్య, పి.పోచయ్య, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్‌లో కాలువ భూమిని గుర్తించి పునరుద్దరిస్తాం

**బెజ్జంకి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తోటపల్లి గ్రామ శివారులో అను మతులు లేకుండా ఏర్పాటుచేసిన వెంచర్‌లో పొలాలకు నీరు అందించే కాలువ కబ్జాకు గురికావడంతో దానిని సర్వేయర్‌తో గుర్తించి ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు పునరుద్దరిస్తామని తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ అన్నారు. శుక్రవారం తోటపల్లిలో ఏర్పాటు చేసిన వెంచర్‌ను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. సర్వేయర్ అందుబాటులో లేకపోవడం అలస్యం జరుగుతుందని త్వరలోనే సర్వేయర్, ఇరిగేషన్ అధికారులతో కాలువను నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటమన్నారు. అలాగే అనుమతులు లేకుండా చేపట్టిన సదరు రియల్ వ్యాపారికి గతంలో నోటీసులు ఇవ్వడం జరిగిందని..నోటీసులను భేఖాతరు చేస్తూ నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.